

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 311 పేజీలు: 8+16 వెల: 6.50



యేడాది కాంగ్రెస్ పాలన సంతృప్తికరం: పిసిసి చీఫ్

సంస్కరణల బాటలో ఇంటర్ విద్యాకమిషనరేట్ 5




## ఎరువు మరింత దరువు

### రైతులపై పెరిగిన భారం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** యాసంగి పంటల సాగు ప్రారంభం కాగానే ఎరువుల ధరలకు రెక్కలు వచ్చాయి. వివిధ కంపెనీలు ప్రధానమైన మూడు రకాల ఎరువుల ధరలను పెంచి అన్న దాతలపై భారం మోపాయి. ముఖ్యంగా రైతులు ఎక్కువగా వినియోగించే 20:20:013, 14-35-15, 24-24-0 కాంప్లెక్స్ రకాల ఎరువుల ధరను పెంచాయి. గత వానాకాలం సీజన్లో 20-20-013 బస్తా ధర 1,200 రూపాయలు ఉండగా, ఇప్పుడది 1,300 రూపాయలకు చేరింది. ఇక 14-35-14 బస్తా ధర 1,700 రూపాయల నుంచి 1,800 రూపాయలకు, 24-24-0 బస్తాధర1,700 రూపాయల నుండి 1,800 రూపాయలకు పెరిగింది. కాగా అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరిగి రూపాయి విలువ పతనమవటంతో ఆ ప్రభావం ఎరువుల తయారీకి వాడే ఫాస్ఫారిక్ ఆమ్లం, అమ్మోనియా లాంటి ముడిసరకులపై పడిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అందువల్లే కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచామని సంబంధిత కంపెనీల >>2



# అట్టహాసంగా ప్రజాపాలన ముగింపు వేడుకలు

## హాజరైన సిఎం రేవంత్, స్పీకర్, మంత్రులు

### ఉత్సవాలకు భారీ సంఖ్యలో సందర్శకులు

### ఆకట్టుకున్న వైమానిక విన్యాసాలు, ఫుడ్, హ్యాండ్‌క్రాఫ్ట్, కల్చరల్ స్టాల్స్

### అదిరిపోయేలా సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత కచేరీలు



ఆదివారం టాంక్‌బండ్‌పై వైమానిక విన్యాసాలను తిలకిస్తున్న సిఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్ కుమార్, పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు8:** ప్రజాపాలన విజయోత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ట్యాంక్‌బండ్ నెక్లెస్ రోడ్, హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్‌లో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం కూడా ఘనంగా జరిగాయి. అక్కడ ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్,కల్చరల్ స్టాల్స్‌ను ప్రజలు భారీ ఎత్తున సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,మంత్రులు,అధికారులు సందర్శించారు. ఇదే సమయంలో అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆధ్వర్యంలో మ్యూజిక్ కార్యక్రమాలు జరిగాయి. కాగా, ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా సాయంత్రం 4గంటలకు ఎయిర్‌షో అట్టహాసంగా జరిగింది. 9 సూర్య కిరణ్ విమానాలతో జరిగిన ఏయిర్‌షో అద్భుతంగా చూపరులను ఆకట్టుకుంది. కాగా, ఎయిర్ షో సందర్భంగా హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ లుక్‌లో కనిపించారు. జెట్ ప్లేన్స్ విన్యాసాలను స్వయంగా సిఎం తిలకించారు. అయితే టీ షర్ట్,బ్లాక్ ప్యాంట్, కళ్ల అద్దాలతో ఎయిర్ షోకు వెళ్లడంతో అచ్చం సినిమా హీరోలా ఉన్నారని పలువురి నుంచి పొగడ్తలు వినిపించాయి. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ >>7



## తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు

### 'టి ఫైబర్'ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. టి ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. దీని ద్వారా ప్రస్తుతం ఉన్న ధరల కంటే అతి తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లోని ఒక హోటల్లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాలు నిర్వహించారు. ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టారు. టి ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీని వినియోగించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ఈ సేవలను >>7



ఆదివారం అసెంబ్లీ హాలులో పోలీసులు, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, చిత్రంలో మంత్రి శ్రీదర్‌బాబు తదితరులు

## నేటి నుంచి అసెంబ్లీ

### ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో స్పీకర్ సమావేశం

### సభ హుందాతనాన్ని కాపాడేలా చర్చించాలి: స్పీకర్ ప్రసాద్‌కుమార్

### ప్రోటోకాల్ ఉల్లంఘన జరగకుండా చూడాలి: చైర్మన్ గుత్తా

### ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు8:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల సోమవారం నుంచి ప్రారంభించేందుకు సర్వం సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ అధికారులతో ఆదివారం అసెంబ్లీ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, లెజిస్లేటివ్ సెక్రటరీ డా.వి.నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి హాజరయ్యారు. ఈ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలని పేర్కొన్నారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని చెప్పారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగులో ఉన్న జవాబులను వెంటనే పంపించాలని స్పష్టం చేశారు. సభలో సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని >>2

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం



### ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా?

### నా ఆనవాళ్లు చెరిపేయాలనుకుంటున్నారా?

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కెసిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు8:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణతల్లి విగ్రహం మార్చడం మూర్ఖత్వమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆదివారం నాడు కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. 'ఇదొక మూర్ఖపు చర్య. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? ప్రభుత్వాలతు మారినప్పుడల్లా విగ్రహాల్లో మార్పులు చేసుకుంటే పోతే ఎలా? సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని ప్రజలకు వివరించాలి' అని ఆ సమావేశంలో తెలిపారు. తెలంగాణ తల్లి ఆవిర్భావం చారిత్రిక నేపథ్యం గురించి కెసిఆర్ ఎమ్మెల్యేల సమావేశంలో వివరించారు. నిజాం పాలనమీద తిరుగబడ్డ నాటి తెలంగాణ కవి దాశరథి.. నా తెలంగాణ తల్లి కంజాతవల్లి.. అంటూ కీర్తించారు. అదే విధంగా నా తల్లి తెలంగాణ రా.. వెలలేని నందనోద్యానమ్మురా.. అంటూ రావెల వెంకట్రావు వంటి గొప్ప కవులు తెలంగాణ తల్లి భావనను ముందుకు తెచ్చారు. వారు చేసిన కృషి తెలంగాణ సాంస్క ృతిక అస్థిత్వ భావనల పట్ల ప్రజల్లో సోయిని పెంచింది. తమ భాష గురించి తమ కట్టుబోట్టు గురించిన అవగాహనను ఆవిధంగా నాటి రైతాంగ పోరాటం నేర్పింది. అదే సందర్భంలో నాటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు నడిపింది.ఈ నేపథ్యంలో తమకొక అస్తిత్వ చిహ్నం కావాలనే సోయి వున్న ఆంధ్రా ఉద్యమ కారులు తమిళులతో సాగించిన ఉద్యమంలో, ఆంధ్రా మాత అనే భావనను ముందుకు తెచ్చారు. అట్లా ముందుకు వచ్చింది ఆంధ్రా తల్లిభావన. అయితే...అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రా మాత భావనను వదిలివేసింది. తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసింది. రెండింటినీ పక్కకు పెట్టి, తెలుగు తల్లి అనే భావనను ముందుకు తెచ్చింద్రు. కుట్రపూరితంగా తెలంగాణ అస్థిత్వాన్ని మరిపించ చూసారు. 'మా తెలుగు తల్లికి మల్లె పూదండా' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించింది. అనంతర కాలంలో మొదలైన తెలంగాణ ఉద్యమ సందర్భాల్లో, వట్టికోట ఆల్వారు స్వామి, కాళోజీ నారాయణ రావువంటి తెలంగాణ కవులు తెలంగాణ భాష యాసలు సాంస్క ృతిక అస్థిత్వాల పట్ల తమ కవిత్వం రచనల ద్వారా ప్రజల్లోభావజాల వ్యాప్తి జరిపారు.ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిన ఇంకో ముఖ్యవిషయం వున్నది. గమ్మత్తేందంటే... తెలంగాణను కలుపుకోవాలనే కుట్రలో భాగంగా తెలుగుతల్లి >>2



దేశం వీడి వెళ్లిపోయిన

## సిరియా అధ్యక్షుడు

### కాదు విమానం కూల్చేశామంటున్న రెబెల్స్

### దశాబ్దాల అణిచివేత నుంచి సిరియాకు విముక్తి

### బషర్ దేశం వీడివెళ్లారని ధ్రువీకరించిన రష్యా

**డమాస్కస్, డిసెంబరు 8:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్‌అసద్ దేశం వీడి వెళ్లినట్లు రష్యా ప్రకటించింది. మరోవైపు ఆయన వెళుతున్న విమానాన్ని రెబెల్స్ కూల్చివేసినట్లు సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. హయత్ తహరీర్ అల్‌షామ్ నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌పై పట్టు బిగించిన >>2



## బిఆర్ఎస్‌దే తుగ్లక్ పాలన

### పదేళ్లలో వందేళ్లకు సరిపడా దోచుకున్నారు!

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం రాజకీయం చేస్తున్నారు

### కొత్త రెవెన్యూ చట్టానికి రూపకల్పన చేశాం


### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం, ప్రతిపక్షాల ఫోన్లు టాప్ చేయించడం, ప్రజలు నోరు తెరవకుండా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన బీఆర్ఎస్‌దే తుగ్లక్ పాలన అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయం నుంచి ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం శోచనీయమని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ >>2

## నేటి నుంచి గ్రూప్-2 హాల్ టికెట్స్

### 1368 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనివివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకి సంబంధించిన పరీక్షల హాల్ టికెట్లను నేటి(సోమవారం) నుంచి అభ్యర్థులకి అందుబాటులోకి రానున్నాయి. గ్రూప్-2 పరీక్షలను ఈ నెల 15, 16 తేదిల్లో నిర్వహి స్తున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీ ఎస్సీ) ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను నేడు జారీ చేయనుంది. ఉదయం 10 గంటల తరువాత నుంచి అభ్యర్థులకి హాల్ టికెట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఇప్పటికే టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-2 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 29/2022ను >>2



## తెలుగు ప్రజల తో(ట్రో)లు తీశారు!

### ఇరవై నాలుగేళ్లలో తెలంగాణ, ఏపి నుంచి రూ.36774 కోట్లు

### దేశవ్యాప్తంగా వసూలు చేసింది రూ.2.4కోట్లు

### రూ.32,510కోట్లు టోల్ వసూలుతో దేశంలో నంబర్ వన్‌గా రాష్ట్రం యుపి

**హైదరాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల్లోని టోల్‌ప్లాజాల వద్ద తెలుగు ప్రజల తోలు ఒలిచేస్తున్నారు. టోల్‌గేట్లు ప్రారంభమైన గత 24ఏళ్ళనుంచి తెలుగు ప్రజల నుంచి రూ.36774కోట్ల రూపాయలు నేషనల్‌హైవేఅథారిటి నొల్లుకొంది.దేశంలో అత్యధిక టోల్ వసూలు చేసిన రాష్ట్రంగా రూ.32510కోట్లతో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నప్పటికి,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ టోల్ వసూళ్ళు కలిపిచూస్తే ఆ రాష్ట్రం వసూళ్ళ కంటే రూ.4264కోట్లు అధికంగా తెలుగు ప్రజలు జేబులు గుల్లలు చేసుకున్నారు.దేశంలోనే అత్యంత విశాలమైన నేషనల్‌హైవే నెట్‌వర్క్ కలిగిన ఉత్తర ప్రదేశ్ కంటే కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే టోల్ అధికంగా వసూలు చేశారు.తెలుగు రాష్ట్రాలలో అనేరోడ్లు నాలుగువరసలుగా విస్తరించాల్సిన ఆవశ్యతక ఉన్నప్పటికి కేంద్రప్రభుత్వం సకాలంలో వాటిని విస్తరించకపోవడంతో నిత్యం ప్రమాదాలతో రక్తమోడుతున్నది.క్షణక్షణగండం నూరేళ్ళ ఆయుష్షు అన్నట్లు ఈ రోడ్లపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మణిపూర్ అరుణచల్ ప్రదేశ్ నాగాలాండ్ వంటి ఈశాన్యరాష్ట్రాల నుంచి టోల్ ఆదాయంలేదు స్పెషల్ స్టేటస్ కిందనో తీవ్రవాద ప్రాంతాలనో అక్కడ మాత్రం రోడ్ల అభివృద్ధికి కేంద్రం వెనుకాడటంలేదు..టోల్ ఆదాయం రాష్ట్రావారికిగా లెక్కిస్తే మొదటి ఆరు స్థానాలలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రూ. 29808కోట్ల వసూలు, మహారాష్ట్ర రూ.25,929కోట్లుతో,గుజరాత్ 24,597కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.22,287కోట్లు,పశ్చిమ బెంగాల్ రూ.16625కోట్లు ఉంది. తెలంగాణలో రూ.14487 కోట్ల టోల్ రుసుము వసూలు చేశారు. బీహార్‌లో రూ.11408 కోట్లు, కర్నాటలోరూ.10605కోట్లు, ఒడిస్సాలో రూ.5559,హర్యానాలో రూ. 5496 తమిళనాడులో రూ.5364 చత్తీస్‌గఢ్‌లో 3137కోట్ల రూపాయలు వాహనదారులనుంచి వసూలు చేశారు. దేశంలో 2000 >>2

## పడమట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు రండి

### మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఈనెల 13 నుంచి 19 వరకు జరుగనున్న శ్రీపడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వ్వానం అందింది. ఈమేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఆలయ ఈవో శ్యాంసుందరాచారి, అర్చకులు ప్రాణేశా చారి, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం మంత్రిని కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలకు ఈవో మంత్రి సురేఖకు వివరించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన కార్యక్రమాలైన రథోత్సవం, పాల ఉట్లు, హంసవాహన సేవలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు మంత్రి సురేఖను ఆహ్వానించారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావడం లేదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నగరంలో నిర్వహిస్తున్న తెలంగాణతల్లి విగ్రహ ప్రారంభోత్సవానికి తాను రాలేక పోతున్నానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తనకు ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున ఈ నెల 9న జరిగే తెలంగాణ విగ్రహావిష్కరణకు రాలేకపోతున్నానని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సోమవారం సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. తాను రావడం లేదని ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. విగ్రహావిష్కరణకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజన గురుకులాల్లో మారిన మెనూ

### వారానికి రెండుసార్లు కోడికూర

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో మెనూ మారింది. గిరిజన ఆశ్రమ విద్యాలయాలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో కొత్త మెనూ అమల్లోకి వచ్చింది. పోషకాహార ఆహారానికే ప్రాధాన్యం ఇస్తున్న సర్కార్ ఆ దిశగా రోజువారీ అందించే ఆహారంలో మార్పు చేసింది. దీని ప్రకారం ఇక నుండి గిరిజన ఆశ్రమాల్లో విద్యార్థులకు వారానికి రెండుసార్లు కోడి కూర అందించనుంది. ఈ నూతన మెనూలో విద్యార్థులకు ఖర్చు చేస్తున్న డబ్బు ఆధారంగా డైట్‌ను ప్రిపర్ చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు పౌష్టికాహార భోజనం అందించే ఉద్దేశ్యంతో అధికారులు చర్యలు చేపట్టారు. అలాగే భోజనంలో నాణ్యతా ప్రమాణాలు కూడా పెంచినట్లు తెలిపారు.

నూతన ఛార్జీలను పరిగణనలోకి తీసుకుని నిపుణుల కమిటీ ఆహార పదార్థాల లెక్కలు కట్టి చార్టును రూపొందించింది. ఈ ఛార్ట్‌లో పేర్కొన్న ప్రకారం ఒక విద్యార్థికి రోజుకు ఎన్ని డబ్బులు ఖర్చు చేస్తున్నారో గుర్తించి ఆ మొత్తానికి సరిపడా ఆహార పదార్థాలను కేటాయించారు. ప్రస్తుతం ఈ మెనూ భద్రాచలం మన్యంలో అమలు అవుతుంది. అలాగే విద్యార్థులకు అందించే కోడి మాంసం కూర దాదాపు రెట్టింపుగా పెరిగింది. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున, నెలకు ఎనిమిది సార్లు కోడి కూర విద్యార్థులకు అందించనున్నారు. ఇక నుంచి దీనిని ఎనిమిది దఫాల్లో కిలోకి తగ్గకుండా వడ్డించనున్నారు.

## తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు

>> పరిశీలించి, మరింత సౌకర్యవతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టు కింద 3 జిల్లాల్లోని ఒక్కో గ్రామంలో 4 వేల కుటుంబాలకు కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సర్వీసులు ప్రారంభం చేశారు. టీ ఫైబర్ సేవలపై సంగారెడ్డి జల్లా శ్రీరాంపూర్ వాసులతో మంత్రి ముచ్చటించారు. టీ ఫైబర్‌తో టీవీ, టెలివిజన్, కంప్యూటర్ సేవలకు ఉపయోగం ఉంటుందని మంత్రి తెలిపారు. చిన్న పరిశ్రమల కోసం కొత్త ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీలను తీసుకోచ్చామన్నారు. ఈ సేవలు కొన్ని సవరణల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

**మీ సేవలో మరిన్ని సేవలు..**

అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు మీ సేవ మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ఇందులో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకునివచ్చారు. మొబైల్ యాప్ ద్వారా 250కు పైగా సర్వీసులు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. మీసేవ మొబైల్ యాప్‌ను కూడా ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తక్కువ సమయంలోనే అవసరమైన సేవలను పొందవచ్చని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పలు సంస్థల ఒప్పందాలు జరిగాయి. తెలంగాణలో రూ.1500 కోట్లతో లెన్స్‌కార్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే సీతారాంపూర్‌లో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.



# అసెంబ్లీ సమావేశాలకు భారీభద్రత

### శాసనసభ పరిసర ప్రాంతాల్లో ముందస్తుగా నిషేధాజ్ఞలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి మొదల వనుండడంతో పోలీసులు భారీ భద్రత చేబట్టారు. శీతా కాల సమావేశాలకు ముందు రాష్ట్రంలో రాజకీయంగా వాతావరణం వేడెక్కడంతో దాని ప్రభావం అసెంబ్లీ పరిసరాలలో వుండకుండా చూసేందుకు, ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు తలెత్తకుండా వుండేందుకు ముందస్తుగా నిషేధాజ్ఞలు విధించారు. వారం రోజులకు పైగా జరగనున్న ఈ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లోపల, వెలుపలా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు సాయుధ బలగాలను కూడా రంగంలో దించారు.

శాసనసభ శీతాకాల సమావేశాల కోసం పోలీసు శాఖ భద్రతపరంగా అన్ని చర్యలు చేబట్టింది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్‌ల మధ్య పచ్చగడ్డి వే స్తే మండిపోయే పరిస్థితులు నెలకొనడంతో దాని ప్రభావం అసెంబ్లీ సమావేశాల్లో కనిపించే వీలుంది. దీంతో పాటు ప్రజా సంఘాలు తమ డిమాండ్ల సాధనకు పోరాట ం చేసే వీలుందని నిఘా వర్గాలకు సమాచారం వుండడంతో అసెంబ్లీతో పాటు ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద కూడా భద్రత పెంచారు. ఈ క్రమంలోనే అ సెంబ్లీ సమీప ప్రాంతంలో ధర్నాలు చేయడం, వీలైతే శాసనసభను ముట్టడించేందుకు ప్రయత్నించడం వంటివి చేయడానికి ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రజా సంఘాలు ప్రయత్నాలు చేస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ వద్ద రక్షణ కోసం మరో అంచె భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా బలగాల కోసం ప్రత్యేకంగా ఓ మా ర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ మార్గం ఏర్పాటైన తరువాత అసెంబ్లీ సమావేశాల సమయంలో భద్రతా బలగాలు ఇక్కడ నిరంతరం మొహరించ సాగాయి. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ పరిసర ప్రాంతా లలో నిషేధాజ్ఞలు విధించి ఇక్కడ జనం గుమికూడకుండా సాయుధులను మొహరించారు. ఇక అసెంబ్లీ లోపలకు కేవలం శాసనసభ్యులు, అనుమతులు వున్న అధికారులు, మీడియా సిబ్బంది, విధి నిర్వహణలో వున్న పోలీసులు మినహాయించి ఇతరులు రాకుండా చూడాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ భవనాన్ని పోలీసులు ఇప్పటికే తమ అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నుంచి మొదలుకానున్న సమావేశాల కోసం లోపల, వెలుపల సాయుధ బలగాలను మొహరించారు. ఆందోళనకారులు అసెంబ్లీ వైపు రాకుండా వుండేందుకు నాంపల్లి, రవీంద్ర భారతి చౌరస్తా, ఇక్బాల్ మినార్ చౌరస్తా, పబ్లిక్ గార్డెన్ చౌరస్తా, బాబు జగజీవన్ రాం చౌరస్తా, బషీర్‌బాగ్ చౌరస్తా, ఏ ఆర్ పెట్రోల్ బంకు చౌరస్తాతో పాటు సచివాలయం, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలలో పోలీసులను మొహరించారు. ఎక్క డైనా తేడావచ్చి ఆందోళనకారులు దూసుకువస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలుజారీ అయ్యాయి.

# రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై అసెంబ్లీలో నిలదీస్తాం

### హాస్టళ్లలో అధ్వాన్న పరిస్థితులపై కెసిఆర్‌కు నివేదిక ఇచ్చాం : కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నా యని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు.ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మీడియా మాట్లాడుతూ.. తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయంలో బలంగా వాణిని వినిపించాలని కేసీఆర్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ము ఖ్యం గా వ్యవసాయరంగంలో దుర్భర పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నెరవేర్చక, నిలబెట్టుకోక పోయిందన్నారు. అరకొరగా రుణమాఫీ చేసి. రైతుభరోసా అనేది ఇంత వరకు లేకుండా చేసి.. కొనుగోలు కేంద్రాలు సరిగా నడపలేని పరిస్థితిపై, బోనస్ ఇవ్వకుండానే ఏదో చేసినట్లుగా నటిస్తూ.. ఇవాళ రైతులను దగా చేసి విజయోత్సవాల పేరిట మరొకసారి వారిని అవమానం పాలు చేస్తున్న వైనంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ బీఆర్ఎస్ తరపున మేం చెప్పేది ఒక్కటేనని.. మీ గొంతుగా శాసనసభలో, మండలిలో ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్‌తో పాటు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని మీకు హామీ ఇస్తున్నామన్నారు.గురుకులాల్లో అధ్వాన్న పరిస్థితులు నెలకొడంతో రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు విద్యను కోల్పోయే పరస్థితి నెలకొందన్నారు. హాస్టల్స్‌లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను గురుకుల బాట ద్వారా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వెలుగులోకి తీసుకువచ్చింది. ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వంలోని కమిటీ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు అధ్యయన రిపోర్టును సమర్పించిందని తెలిపారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి, సంక్షేమశాఖ మంత్రిగా పని చేసిన జగదీశ్‌రెడ్డి వారంతా తమ ఆలోచనలు, ఆ నాటి పరిస్థితులు.. ఆ రోజుల్లో ఎంత బాగా నడిచింది.. ఈ రోజు గురుకులాలు ఎందుకు నీరుగారిపోతున్నయో వివరించారని కేటీఆర్ తెలిపారు. గురుకులాలు ఆనాడు ఎంత చక్కగా నడిచాయో, ఏ రకంగా విస్తరించాయో అవన్నీ ప్రజల కండ్ల ముందే ఉన్నయ్. వాటిని సంస్కారవంతంగా నడిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసీఆర్ సూచించారన్నారు. తప్పకుండా అక్కడ నెలకొన్న పరిస్థితులను కళ్లకుకట్టినట్లు.. అవసరమైతే ఫొటోలు, ఆధారాలు, వివరాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కేసీఆర్ ఆదేశించారని, తప్పకుండా మరో కార్యక్రమంగా తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో దౌర్జన్యకాండ జరుగుతుందని.. అది కొడంగల్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్, ఇతర ప్రాంతాల్లో కావొచ్చని, ఏ రకంగా ప్రభుత్వం దౌర్జన్యంగా ఈ రోజు దళితులు, గిరిజనులపై దాడి చేస్తూ వారిని హింసిస్తుందని, కేసులు పెట్టి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నదో తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. తప్పకుండా దళిత, గిరిజన, బలహీన వర్గాల రైతులు, సన్న, చిన్నకారు రైతులందరికి అండగా నిలబడి అసెంబ్లీలో గట్టిగా మాట్లాడుతామన్నారు. పట్నం నరేందర్‌రెడ్డితో సహా 40 మంది రైతులు జైళ్లలో ఉన్నారని.. వారిని తక్షణమే విడుదల చేయాలని..భేషరతుగా క్షమాపణలు చెప్పి ఆ కేసులు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. మా నాయకులు, శాసనసభలు, మండలి సభ్యులపై ఎక్కడికక్కడ వారి హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని మూడు నాలుగు సార్లు హౌస్ అరెస్ట్ చేశారని.. దళితుల కోసం దళితబంధుపై మాట్లాడిన పాపానికి హౌస్ అరెస్ట్ చేశారన్నారు. ఇలా ఎక్కడికక్కడ రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధ కాండ జరుగుతుందని.. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై నిలదీస్తామని స్పష్టం చేశారు.

## ఎయిర్‌షో ఎఫెక్ట్.. ట్యాంక్‌బండ్‌పై పండగ వాతావరణం

### నాలుగు గంటలపాటు ట్రాఫిక్ ఇక్కట్లు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించిన విజయోత్సవాల సందర్భంగా ఆదివారం సాయంత్రం వైమానిక దళం ఆధ్వర్యంలో సాగిన ఎయిర్ షోను తిలకించేందుకు ట్యాంక్‌బండ్ వద్దకు వేలాది మంది తరలిరావడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా జనంతో క్రిక్కిరిసి పోయి పండగ వాతావరణం తలపించింది. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో నాలుగు గంటల పాటు ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

ట్యాంక్‌బండ్ మరోసారి జనం రద్దీతో హోరెత్తింది. ఆదివారం నాడు, సాయంత్రం వేళ సర్కారు నిర్వహించిన ఎయిర్ షో చూసేందుకు వేలాది మంది తరలిరాగా ఇందుకోసం పోలీసులు ముందుగానే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఎయిర్ షో చూసేందుకు పోలీసులు ఊహించినట్లుగానే ప్రజలు భారీగా తరలివచ్చారు.. ఇదే సమయంలో అప్పర్ ట్యాంక్‌బండ్‌పై మధ్యాహ్నం రెండు గంటల నుంచే వాహనాలను నిషేధించారు. దీంతో ఈ ప్రాంతం గుండా వెళ్లాలి ్సన వాహనాలను ఇతర మార్గాలగుండా మళ్లించారు. ఈ క్రమంలో ట్యాంక్‌బండ్‌పైకి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వాహనాలలో వచ్చిన వారు తమ వాహనాలను పోలీసులు సూచించిన పార్కింగ్ కేంద్రాలలో వుంచి ఎయిర్ షోను తిలకించారు. కాగా వైమానికదళంలోని సూర్యకిరణ్ విమానాలు 12 భిన్నరీతిలో విన్యాసాలు చేసిన సమయంలో ట్యాంక్‌బండ్‌తో పాటు నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ ప్రాంతంతంలో వున్న ప్రజలు చప్పట్లతో సంబరాలు జరుపుకున్నారు. గంటకు పైగా సాగిన విమానాల విన్యాసాలు ప్రజలకు సంబరాలను, సంతోషాన్ని పంచింది. ఎయిర్ షో సాగినంత సేపు ట్యాంక్‌బండ్ పరిసరాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది, ముఖ్యంగా లిబర్టి ను ంచి ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే వాహనాలను ఇక్బాల్ మినార్, సైఫాబాద్ మీదుగా మళ్లించారు. ఇదే సమయంలో రాణీగంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా లిబర్టి వైపు వ చ్చే వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్‌లో తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, లిబర్టి వైపు వెళ్లేందుకు గతంలో వున్న మార్గాన్ని ఇంతకాలం మూసి వుంచగా ఆ మార్గాన్ని తె రిచి వాహనాలను మళ్లించారు. దీంతో తెలుగుతల్లి నుంచి నేరుగా విద్యానగర్ వైపు వెళ్లేందుకు వున్న స్టీల్ బ్రిడ్జి మార్గంపై ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా సచివాలయం నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వాహనాల రద్దీ ఎక్కువగా వుంది. స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి రాకముందు తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై వాహనాల రద్దీ తక్కువగా వుండేది. అయితే ఈ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చాక వాహనాల రద్దీ పెరగడంతో కట్ట మైసమ్మ చౌరస్తా వద్ద లోయర్ ట్యాంక్‌బండ్‌లో డిబిఆర్ మిల్స్ నుంచి స్నో వరల్డ్ మీదుగా లిబర్టి వైపు వున్న మార్గాన్ని మూసివేశారు. ఈ మార్గాన్ని ఆదివారం నాడు అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వాహనాల రాకపోకలను నిషేధించడంతో తిరిగి కొన్ని గంటల పాటు తెరిచారు. కాగా ఎయిర్ షో ముగిసిన తరువాత ఐదున్నర గంటల సమ యంలో అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వాహనాలను అనుమతించడంతో ఆరు గంటల అనంతరం ట్రాఫిక్ రద్దీ తిరిగి మామూలు స్థాయికి చేరింది.

## 'తెలంగాణ' ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ మాస పత్రిక ప్రత్యేక సంచికను ప్రచురించింది. ఈ మేరకు ఆదివారంనాడు జూబ్లీహిల్స్ నివాసంలో 'తెలంగాణ' మాసపత్రిక ప్రత్యేక సంచికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిపిఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇద్దరు ఐఎఎస్‌ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి మరో ఇద్దరు కొత్త ఐఎఎస్ అధికారులను కేంద్రం కేటాయించింది. 2023 సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన మొత్తం 32 మంది ఐఏఎస్ అధికారులను దేశంలోని 25 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో బిహార్‌కు చెందిన 23వ ర్యాంకర్ సౌరభ్ శర్మ, హరియాణాకు చెందిన 29వ ర్యాంకర్ సలోనిని తెలంగాణకు పంపింది. తెలంగాణకు చెందిన మూడో ర్యాంకర్ దోనూరు అనన్యరెడ్డి, 27వ ర్యాంకర్ నందాల సాయికిరణ్‌లను మహారాష్ట్రకు కేటాయించింది.

## అట్టహాసంగా ప్రజాపాలన ముగింపు వేడుకలు

>> లో విశాలమైన స్టేజి నిర్మాణం, సౌండ్ సిస్టం తోపాటు సందర్శకులకు సీటింగ్ ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరిగాయి. హైద్రాబాదీ దమ్ బిర్యాని తోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందిచేదుంకు ప్రముఖ హోటళ్ళయిన ప్యారెడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్, బడేమియా కబాబ్ తదితర హోటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ వంటకాలుగా పేరొందిన పాలమార్ గ్రీల్, తెలంగాణ విందు, అంకాపూర్ నాటు కోడి చికెను, ఫుడ్ జాయింట్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ కెఫె, బ్రౌన్ బేర్ బేకరిలు ప్రాంకిల్ మ్యాగి హాట్స్పాట్ కాంటినెంటల్ కాఫీ, ప్రాంకి అండ్ రోల్స్, మొమోస్ అండ్ ఫ్రైస్‌తో పాటు గోకుల చాట్ కూడ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేసారు. స్త్రీ శక్తి క్యాంటిన్లను కూడ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆదిరిపోయేలా సాంస్కృతి కార్యక్రమాలు ఉండటంతో సందర్శకులు ట్యాంక్‌బండ్‌పై ఎక్కువ సేపు గడిపారు. రాజీవ్ విగ్రహం వద్ద టిఎస్ఎస్ కళకారులు వడ్డే శంకర్ పాటలు, జి.నీల అండ్ టీమ్ బోనాల కోలాటం, మైథిలి అనూప్ అండ్ టీమ్ మోహిని అట్టం, పి.ప్రమోద్‌రెడ్డి అండ్ టీమ్ భారత నాట్యం, బిర్రు కిరణ్, టీమ్ థియేటర్ స్కిట్ ప్రదర్శనలు జరిగాయి. ఐమాక్స్,హెచ్ఎండిఏ గ్రౌండ్స్‌లో రాహుల్ సిప్లిగంజ్ సంగీత కచేరి చేశారు. నెక్లెస్ రోడ్‌లో మూడు వేదికలలో సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి.

## హుక్కా కేంద్రాలపై నిషేధం హుష్‌కాకి.. యధేచ్ఛగా అమ్మకాలు

### వ్యసనాలకు బానిసలవుతున్న యువత

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హుక్కా కేంద్రాలపై సర్కారు విధించిన నిషేధం హుష్ కాకి అన్నట్లుగా మారింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే జంట నగరాలు, శివార్ల (ట్రై కమిషనరేట్ల)లోనే హుక్కా కేంద్రాల హల్‌చల్ ఎక్కువగా వుండగా ఇక్కడికి వస్తున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నా రు. ప్రతీనెల ట్రై కమిషనరేట్ల పరిధిలో రెండు మూడు చోట్ల హుక్కా కేంద్రంపై పోలీసుల దాడులు కొనసాగుతుండడం, ఈ సందర్భంగా నిర్వాహకులను అరెస్టు చేయ డం, పెద్ద సంఖ్యలో హుక్కా సామాగ్రి పట్టుబడుతుండడం జరుగుతుండడం సాధారణ అంశంగా మారింది. దీంతో గత ఫిబ్రవరి నెలలో హుక్కా కేంద్రాలపై నిషేధానికి సం బంధించి అసెంబ్లీ ఆమోదించిన చట్టం ఉత్తుత్తి వ్యవహారంగా మారిందని నిపుణులు అంటున్నారు.

హుక్కా కేంద్రాల నిర్వహణ ఈ నాటిది కాదంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు ఇవి హైదరాబాద్ చరిత్రలో భాగస్వామ్యం అన్నది ఈ తరంలో చాలా మందికి తెలియదు. నవాబుల కాలంలో హుక్కా కేంద్రాల నిర్వహణ హోదాకి ప్రతిరూపంగా వుండేది. హుక్కా పైపును పీల్చడం దాబు, దర్పానికి మరో రూపంగా కూడా వుండేది. అయితే అప్పట్లో హుక్కా కేంద్రాల నిర్వహణ అంతా ఒక పద్దతి ప్రకారం సంపన్నుల కనుసన్ననలో కేవలం పొగాకు పీల్చడం వరకే ఎక్కడా తేడా రాకుండా సాగేది. ఇ దేసమయంలో మాదకద్రవ్యాలకు దూరంగా వుండేది. 1990వ దశకం వరకు నవాబుల ఏలుబడిలో వున్న పనిచేసిన కొన్ని సంపన్న కుటుంబాలు హుక్కా కేంద్రాలను తమ ఇళ్లు, గెస్ట్ హౌస్‌లలో నిర్వహించి తమ వద్దకు వచ్చే అతిథులకు అహ్లాదాన్ని, ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని అందించేందుకు ప్రయత్నించే వారు. అయితే రాను రాను రాజు గుర్రం గాడిద అయినట్లుగా నవాబుల ఏలుబడిలో పనిచేసిన సంపన్న కుటుంబాలకు చెందిన ప్రముఖులు వయో వృద్ధులై వారి తరం ముగిశాక, మరో తరం వచ్చేసరికి హు క్కా కేంద్రాలు యువతను పాడుచేసే వ్యసన కేంద్ర కేంద్రాలుగా మారిపోయాయి. ఈ క్రమంలోనే హుక్కా కేంద్రాలు మత్తు పదార్థాలతో పాటు నిషిద్ధ మాదకద్రవ్యాల వినియోగ కేంద్రాలు మారాయి. హుక్కా కేంద్రాలు అంటేనే చిన్నపాటి మట్టి కుండలు, వాటికి ముందుగానే అమర్చిన వంపులు తిరిగిన పైపులు గుర్తుకు వస్తాయి. వీ టిలో కొన్నిరకాల రసాయనాలు కలిపిన ద్రావకాలను వుంచి, మట్టి కుండల కింద బొగ్గును మండించడం ద్వారా వచ్చే పొగను పొగరాయుళ్లు పీల్చడం చేస్తుంటారు. దీ నివల్ల మత్తుగా వుండే పొగతో పొగరాయుళ్లు మరింత మత్తులో గమ్మత్తుగా ఊగిపోతూ ఊహాలోకంలో వెళ్లిపోయి కొన్ని గంటల పాటు భౌతిక ప్రపంచాన్నే మరచి పో తుంటారు. ఈ క్రమంలోనే హుక్కా కేంద్రాల నిర్వాహకులు తమ వద్దకు వచ్చే వారిని మరింత ఉత్తేజపరిచేందుకు హుక్కా కుండల్లో మండించే రసాయనాలు మరింత ఘాటుగా వుండేలా చూడడం, దండిగా డబ్బులు చెల్లించే వారికి హాష్ ఆయిల్ (గంజాయి నూనె)ను అందులో కలుపుతూ మరింత ఘాటైన మత్తు వచ్చేలా చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. దీనివల్ల యువత వ్యసనపరులుగా మారిపోయి తమ జీవితాలను చేజేతులా పాడుచేసుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మాదక ద్రవ్యాల బానిసలుగా మారిన యువత ఎలా పాడైపోతు న్నారో? హుక్కా కేంద్రాలకు అలవాటు పడ్డ వారు సైతం ఇలాగే మానసికంగా కృంగిపోయి, శారీర కంగా దుర్బ రులుగా మారుతున్నారు. దీనివల్ల అనేక కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంటోంది. దీనిబారిన పడుతున్న యువతను పునరావాస కేంద్రాల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలోనే హుక్కా కేంద్రాలపై కేంద్రంతో పాటు రాష్ట్రం చాలాకాలం క్రితమే నిషేధం విధించింది. అయితే వీటి నిర్వహణ మాత్రం చాటుమాటున అనేక రూపాల్లో కొనసాగుతోంది. దీనిపై గత ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ సమావేశాల్లో కఠిన చట్టం తేవడంతో పాటు నిషేధం విధించి , దీనిని కచ్చితంగా అమలు చేయాలని పోలీసు శాఖను ఆదేశించింది. దీని తరువాత పోలీసులు హుక్కా కేంద్రాలపై తరచూ దాడులు చేస్తున్నా ఇవి ఇప్పటికి ఎక్కడో ఒకచోట కొనసాగుతూనే వున్నాయి.

**గుట్కా తరహాలో ఉత్తుత్తి వ్యవహారంగా మారిందంటున్న నిపుణులు**

ఇదిలావుండగా హుక్కా కేంద్రాలపై సర్కారు విధించిన నిషేధం గుట్కా తరహాలో ఉత్తుత్తిగా మారిందని నిపుణులు అంటున్నారు. గతంలో గుట్కాపై ఆమోదించిన చట్టం చట్టపరంగా అమల్లో వున్నా వీటి అమ్మకాలు నేటికి చాటుమాటుగా యధేచ్ఛగా కొనసాగుతూనే వుంది. గుట్కాపై కేంద్రంతోపాటు రాష్ట్రం కూడా నిషేధం విధించి నా దేశ వ్యాప్తంగా వీటి అమ్మకాలు బహిరంగంగానే కొనసాగుతూనే వున్నాయి.

## ఆత్మహత్యకు యత్నించిన 10వ తరగతి విద్యార్థి చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 8, ప్రభాతవార్త:** తరగతి గదిలో అందరి ముందు గోడ కుర్చీ వేయించడంతో పాటు తిట్టాడని మనస్థాపానికి గురై ఇంటికి వెళ్లి ఆత్మహత్యకు యత్నించిన 10వ తరగతి విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మ ృతిచెందాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గంలోని నాగార్జున హైస్కూల్‌లో బాలు అనే విద్యార్థి 10వ తరగతి చదువుతున్నాడు. ఈ స్కూల్‌లో అబ్దుల్ నయీమ్ అనే ఉపాధ్యాయుడు మాథ్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. కాగా ఈనెల 4వ తేదీన మ్యాథ్స్ సబ్జెక్టు బోధించే సమయంలో టీచర్ అబ్దుల్ నయీమ్ లెక్కలు సరిగా చేయడం లేదని విద్యార్థి బాలును మందలించాడు. క్లాస్ రూమ్‌లో అందరి ముందు బాలు చేత గోడకుర్చి వేయించడంతో పాటు మిగిలిన విద్యార్థుల ముందు తిట్టడంతో బాలు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఇదే క్రమంలో సాయంత్రం ఇంటికి వెళ్లిన బాలు తన ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. విషయం గమనించిన తల్లి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి బాలును రక్షించి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజుల పాటు మ ృత్యువుతో పోరాడిన బాలు ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. కాగా బాలు మ ృతితో రాయదుర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుమారుడి మ ృతితో తల్లిదండ్రులు శ్యామ్, శోభలు శోకసంద్రంలో మునిగిపోయారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని పరిగిలో బాలు అంత్యక్రియలను నిర్వహించారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# భావితరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సింది ఉపాధ్యాయులే

### విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలి

### ఎస్‌టియు టిఎస్ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రేపటి తరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం పూర్వం నుండి ఉద్యమాలే ఊపిరిగా విద్యా, ఉపాధ్యాయ రంగ సేవలో అగ్రగామిగా సాగుతున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్‌టీయూ).. మారుతున్న సమాజంలో కాలానుగుణంగా దిగజారి పోతున్న నైతిక విలువలను పెంపొందించాలన్నారు. రేపటి తరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దవలసిన బాధ్యతను తీసుకోవాలని పిలుపు నిచ్చారు. నిజాం కాలంలో ఉపాధ్యాయులకు పేస్కేల్స్ సాధించడం, ప్రశ్నించే తత్వాన్ని సామాజిక కోణాన్ని ఉపాధ్యాయులకు అలవాటు చేయడం ఎస్‌టీయూ చేసిందన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా కొనసాగడం, క్షేత్రస్థాయిలో అసంబద్ధ విధానాలపై సలహాలను, సూచనలను ప్రభుత్వానికి నివేదించడం అభినంద నీయమన్నారు. రాజ్యాంగ విలువల కోసం పరిశ్రమించే వారికి అన్ని రకాల మద్దతు లభిస్తుందన్నారు. ఇటీవల విద్యార్థులు ఉపాధ్యాయులపై దాడి చేసిన సంఘటన బాధాకరమన్నారు. అటువంటి పరిస్థితులు తలెత్త కుండా.. రేపటి తరానికి నైతిక విలువలను పెంపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. విద్యారంగం, ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా ఉండడం శుభసూచకమమని.. సమస్యల పరిష్కారంలో తమ వంతు సహకారం ఉంటుందని చాడ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం పర్వత రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి ఏడాది దాటినా.. ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన మూడు పీఆర్సీల ప్రయోజనాలను నష్టపోయామని.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్.. వెంటనే మెరుగైన పీఆర్సీని ప్రకటించాలన్నారు. సీపీఎస్ వారికి ఇచ్చిన హామీ మేరకు పాతపెన్షన్ వర్తింపజేయాలని కోరారు. 317 అమలుపై కమిటీలు వేసి కాలయాపన చేయడం కాకుండా స్థానికత కోల్పోయిన ఉపాధ్యా యులను సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బదిలీలు పదోన్నతులతో పాటు.. పండిత పీఈటీ పోస్టులను ఉన్నతీకరణ చేసి పరిష్కారం చేయడం సంతోషకరమన్నారు. మిగిలిన పండిత పోస్టుల్లో కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వమిచ్చిన 5000 ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలన్నారు.

